www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 11 నవంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



తోటపేటలో 'స్వచ్ఛత మన బాధ్యత'


కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి భవాని

ప్రజాశక్తి-రామచంద్రపురం
మండలంలోని తోటపేట గ్రామంలో శుక్రవారం స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిపి అంబటి భవాని పాల్గొని కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇంటి వాతావరణం ఏ విధంగా శుభ్రపరుస్తామో గ్రామాన్ని కూడా అదే విధంగా పరిశుభ్రంగా ఉంచడం వల్ల వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ఎమ్.వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి శాకా బాబీ, వార్డు సభ్యులు, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రలు, పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' కోసం ఏర్పాట్లు

- వచ్చే నెల 15 నుంచి 42 రోజుల పాటు క్రీడా సంబరాలు
- ఐదు స్థాయిల్లో నిర్వహణ
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం
ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణ కొరకు జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ చురుగ్గా ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణ పట్ల 26 జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడా సంబరాలను డిసెంబర్ 15 నుంచి జనవరి 26 వరకు నిర్వహిస్తారన్నారు. పోటీలు ప్రారంభానికి ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. క్రీడా టోర్నీ. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో విభాగాల్లో పోటీలు ఐదు దశలలో నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. 15 ఏళ్లకు పైబడిన బాలబాలికలు ఈ క్రీడలకు అర్హులన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్పోర్ట్స్ కిట్ల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణ కమిటీ నియమిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ క్రీడల్లోనూ లో పోటీలను చేపట్ట నుందని గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి క్రీడాకారులను పోటీలకు ఆహ్వానిస్తోందని. మొత్తం ఐదు దశల్లో ఈ క్రీడా పోటీలు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా అధికారులకు కూడా కీలక బాధ్యతలు అప్పగించారన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడా మైదానాలను గుర్తించడం, నిర్వహణకు పిఇటిలు, పీడీలను సిద్ధం చేయడం, దిగువ స్థాయి అధికారులు ఈ క్రీడల నిర్వహణకు వినియోగించడం, క్రీడాకారులకు అవసరమైన రవాణా, ఆహారం, వసతి ఏర్పాటు చేయడం వంటి బాధ్యతలు గ్రామం, మండల, నియోజకవర్గ జిల్లాస్థాయి ఆర్గనైజింగ్ కమిటీలకు అప్పగించామన్నారు. 42 రోజులు పాటు ఈ క్రీడా సంబరాలు ఐదు స్థాయిలలో నిర్వహించడానికి చర్యలు చేపట్ట డం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొనరాదన్నారు. స్పోర్ట్స్ ఎక్విప్మెంట్ అంతా జిల్లాకు వచ్చిందన్నారు. ఈనెల 20వ తేదీన వాలంటీర్లు క్రీడాకారులు నమోదు ప్రక్రియ చేపడతారన్నారు. ఈనెల 21న స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ, 22న స్పోర్టింగ్ యాప్ చెకింగ్ ఉంటుందన్నారు. ఈనెల 25వ తేదీ వాలంటీర్లు తమ పరిధిలోని ఇంటింటికి వెళ్లి క్రీడల నిర్వహణ పట్ల కరపత్రాలతో అవగాహన పెంపొందిస్తారన్నారు. జిల్లావ్యాప్తంగా 467 గ్రామాలు 48 వార్డులలో ఈ క్రీడా సంబరాలు జరుగుతాయి అన్నారు. గ్రామస్థాయిలో క్రీడల నిర్వహణ కొరకు ప్రతి సచివాలయం నుంచి పదిమంది వాలంటీర్లను ఎంపిక చేసి ముందుగా శిక్షణ ఇస్తారని కోనసీమ జిల్లాలో 5,150 మంది వాలంటీర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాలలకు చెందిన వ్యాయామ టీచర్లు సచివాలయం వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఆర్‌డిఒలు ఈ క్రీడా సంబరాలు నిర్వహణలో కీలక భూమిక పోషించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లాజెసి ఎస్.నుపూర్ అజయ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్ ఆడుదాం ఆంధ్ర ముఖ్య కార్యనిర్వహణాధికారి మరియు చేనేత జోళ్లి శాఖ సహాయ సంచాలకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

మడికి ప్రధాన రహదారికి రూ.40లక్షల మంజూరు

'ప్రజాశక్తి' కథనానికి స్పందించిన ఎంఎల్ఎ


మడికి ప్రధాన రహదారికి భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

ప్రజాశక్తి-ఆలమూరు
మడికి ప్రధాన రహదారికి కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి రూ. 40 లక్షలు మంజూరు చేసి, సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. మడికి గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉండ్రాసపు లక్ష్మి మౌనిక చిన్నా అధ్యక్షతన వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎఎంసి ఛైర్మన్ యనమదల నాగేశ్వరరావు తదితరులతోకలిసి నిర్వహించారు. అధ్వాన్నంగా ఉన్న మడికి రోడ్డుకు సంబంధించి 'అడుగుకో మడుగు' కథనం శుక్రవారం 'ప్రజాశక్తి'లో ప్రచురితమైంది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఈ రహదారికి నా చేతుల మీదుగా అభివృద్ధి చేసే అవకాశం ఇచ్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రహదారిపై 'ప్రజాశక్తి'తో పాటుగా వివిధ పత్రికల్లో పలు కథనాలు వెలువడ్డాయని నిధుల కొరతతో ఇంతకాలం అభివృద్ధి జరగలేదన్నారు. మొదటి విడతలో మడికి సెంటర్ జాతీయ రహదారి నుంచి మల్లావానిపేట వరకు గల జెడ్‌పి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పడమటి రాంబాబు, చెల్లబోయిన శ్రీనివాసు, మల్లిమొగ్గల చిన్న, ఉండ్రాసపు సుందర విజయం, డాక్టర్ యు.ప్రసాద్ బాబు, ఎంపిడిఒ జాన్ లింకన్, తహశీల్దార్ వి.ఆర్.ఎస్ శెట్టి, పంచాయతీరాజ్ ఎఇ డి.వీరభద్రరావు, పంచాయతీ కార్యదర్శి కె.మోక్షాంజలి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పొందిన అందరికీ స్థలాలు

జగనన్న కాలనీలో ఇళ్ల పట్టా పొందిన ప్రతి ఒక్కరికి స్థలం అందజేస్తామని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని బడుగువానిలంకలో 165 మంది లబ్ధిదారులకు సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సభలో శుక్రవారం ఆయన ఇళ్ల పట్టాలతో పాటుగా స్థలాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, ఉప సర్పంచ్ పినమల జ్యోతి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

మడికిలో గడప గడపకూ..

మండలంలోని మడికి సచివాలయం-1లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామ నాయకులతో కలిసి ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర ఏళ్ళుగా ఎన్నో అభివద్ధి పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ఒక్క వైసిపి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

ఘనంగా 'చెకుముకి' సంబరాలు


టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహణలో పాల్గొన్న జెవివి నాయకులు తదితరులు

ప్రజాశక్తి-ముమ్మిడివరం
సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు అన్ని పాఠశాలల్లోనూ నిర్వహించారు. ఈ సందర్భంగా 8, 9,10 తరగతుల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. దీనిలో భాగంగా ముమ్మిడివరం బాలురు ఉన్నత పాఠశాల్లో డిసిఇవి సెక్రెటరీ బి.హనుమంతరావుతో కలిసి జిల్లా జన విజ్ఞాన వేదికజిల్లా ఉపాధ్యక్షులు జనపల్లి సత్యనారాయణ, చెకుముకి కన్వీనర్ ఎన్.అబ్బులు పేపర్ బండిల్స్ ను ఓపెన్ చేసి లాంఛనంగా పరీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ న విజ్ఞాన వేదిక పాఠశాల స్థాయిలో పిల్లలందరికీ సైన్స్ పట్ల అవగాహన కలిగిస్తూ, ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను తొలగించడానికి చేస్తున్న కషి చేస్తోందని కొనియాడారు. సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 7న ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ వారి పిలుపుమేరకు శాస్త్రీయ అవగాహన అనగా సైంటిఫిక్ టెంపర్ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 28 వరకు కొనసాగుతుందని తెలియజేశారు. నమ్మకాలకు సైన్స్‌కు మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరంగా తెలియజేస్తామన్నారు. అనంతరం ముమ్మిడివరం బాలిక ఉన్నత పాఠశాల, బాలాజీ, రవీంద్ర పాఠశాలలను సందర్శించి పరీక్షలను పర్యవేక్షించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-కాట్రేనికోన
చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల్లో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 57 మంది ఎంపికయ్యారు.
చెన్నై కు చెందిన కంపెనీ సౌథెర్ ల్యాండ్ టెక్నాలజీస్ చెందిన నిపుణుల బృందానికి చెందిన హెచ్ ఆర్ఎస్.దుర్గ, రాహుల్, సిద్ధార్థ బందం పర్యటించింది. విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని, సాంకేతిక అంశాలయందు పరిజ్ఞానాన్ని పరీక్షించి అందునా విశేష ప్రావిణ్యం కనబర్చిన 57 మంది విద్యార్థులకు నియామక పత్రాలను అందచేశారు. కళాశాలలో జరిగిన అభినందన సభలో విజేతలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివి ఎన్ఎస్.వర్మ అభినందించారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు సందీప్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ ఎస్వి.పరమేశ్వరావు, కళాశాల విద్యాశాఖాధిపతి డాక్టర్ ఎస్.జయలక్ష్మి, ఐ క్యూఎసి డాక్టర్ బి.రత్నరాజు, కళాశాల టిపిఒ బి.అరుణ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'పీస్ పోస్టర్ కాంటెస్ట్'


పీస్ పాస్టర్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు


ప్రజాశక్తి-అమలాపురం
అమలాపురం లయన్స్ క్లబ్, వాగ్దేవి లియో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతిష్టాత్మంగా పిల్లలు చే నిర్వహిస్తున్న పీస్ పోస్టర్ కాంటెస్ట్ నిర్వహించారు. వాగ్దేవి లియో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ జోన్ చైర్ పర్సన్ లయన్ జంపన సుమన్ వర్మ పర్యవేక్షణలో వాగ్దేవి స్కూల్ డైరెక్టర్ బుజ్జి, ప్రిన్సిపల్ శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6, 7, 8 తరగతి చదువుతున్న విద్యార్థులు చిత్ర లేఖనం పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అమలాపురం ఇమీడియట్ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్ అనిల్ కుమార్ జైన్, అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోకవరపు మల్లికార్జున స్వామి, వాగ్దేవి లియో క్లబ్ అధ్యక్షురాలు లియో లయన్ జంపన శ్రీ సౌమ్య ఇతర లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.


సిద్ధార్థలో స్కూల్లోవిద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు

ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం
జిల్లాలోని శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ఆలమూరు** సిద్ధార్థ స్కూల్ నందు శుక్రవారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.ముల్లారావు దీపావళి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్స్ ఎంఆర్.ప్రమోద్ లాల్, టికె.సింధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అమలాపురం** మున్సిపాలిటి ఆధ్వర్యంలో మున్సిపల్ స్కూల్స్, గడియార స్తంభం వద్ద విద్యార్థులు, ప్రజలతో స్వచ్ఛ దీవాలి- సుభ్ దీవాలి ప్రతిజ్ఞ చేయించారు. కమిషనర్ వొమ్మో లు ఐపిఐ నాయుడు, పట్టణ సిఐ టి.క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంఘమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాలలో దీపావళి వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. విద్యార్థులు టపాసులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. రంగవల్లుల మధ్య వెలిగి ంచిన దీపాలు ఆకర్షణగా నిలిచాయి. ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, దీపావళి రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట శ్రీధర్, సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



తలెత్తుకుంది గర్వంతో కాదు...
ఆకాశాన్నంటిన ధరలకేసి చూస్తూ..!

ధాన్యం కొనుగోల్లో ఇబ్బంది లేకుండా చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్
ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిపి కుడుపుడి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం అమలాపురం మండల కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపిమాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లో రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సమావేశం లో కోరారు. మండల వ్యవసాయాధికారి కె.ధర్మ ప్రసాద్ మాట్లాడుతూ ఖరీఫ్ 2023 ధాన్యం కొనుగోలు రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రారంభమైనదన్నారు. అలాగే ధాన్యం విక్రయించడానికి నియమ నిబంధనలు సమావేశంలో తెలిపారు. 2వ విడత వైఎస్ఆర్ రైతు భరోసా నిధులు విడుదల గురించి మాట్లాడారు. రబీ కి అవసరమయ్యే ఎరువులు ఆర్‌బికెల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. భట్నవిల్లి ఐస్ ఫ్యాక్టరీ, వేమవరప్పాడు నుంచి ఓల్డ్ భట్నవిల్లి ఛానల్ పూడుకుపోయిన నీటి పారుదల కాలువ పూడిక తీయాలని సభ్యులు కోరారు. ఆ విషయం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిని చర్యలు తీసుకోవాలని ఎంపిపి తెలియజేశారు. స్థానిక జెడ్‌పిటిసి సభ్యుడుపందిరి శ్రీహరి రామ్ గోపాల్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం నందు గోనె సంచులు కొరత రాకుండా చూసుకోవాలని, ఉద్యాన శాఖ ద్వారా తెల్ల దోమ నివారణకు బదనికలు, పసుపు రంగు అట్టలు ఉపయోగించుకోవలని, సబ్సిడీ పై వాటిని అందించే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ దంగేటి డొలమణి, ఎంపిడిఒ జె.వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎఇ రెహ్మాన్, మౌనిక, వెటర్నరీ డాక్టర్ పూర్ణిమ, డ్రైన్ డిపార్ట్మెంట్ ఎఇ సునీత, హెచ్ఒ శైలజ, ఎఫ్‌డిఒ అశ్విని, మండల స్థాయి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

రామచంద్రపురం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తొలకరి ధాన్యాన్ని విక్రయించి కొనుగోలు కేంద్రంలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం కె.గంగవరం వ్యవసాయ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులందరు ఖరీఫ్ 2023 కి సంబంధించిన ధాన్యం ఆయా గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకుని మద్దతు ధర పొందాలని సూచించారు. మద్దత్తు ధర క్వింటాలుకు రూ.2183 లుగా నిర్ణయించారన్నారు. అలాగే దీనికి హమాలీ రవాణా చార్జీలు అదనం గా వస్తాయని, దీనిని రైతులు గమనించాలని వివరించారు. మండల వ్యవసాయ అధికారి బలుసు రవి మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యం సరఫరా చేసి మద్దతు ధర పొందాలని తొలకరి ధాన్యం కొనుగోలు కు సంబంధించిన విధివిధానాలు వివరించారు. రైతులందరూ ఇ క్రాప్ చేయించుకుని, ఇకెవైసి చేసిన వారి పొలాల వివరాలు ప్రకారం ధాన్యం రవాణా చేసే వాహనాలు సొంతం గా సమకూర్చుకోవాలన్నారు. వచ్చే రబీ సీజన్‌కు సంబంధించి నాట్లు తొందరగా వేసుకుని డిసెంబర్ నెలాఖరుకు పూర్తి చేసుకుంటే నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ వైద్యనాథ్ శర్మ, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలపై చర్యలకు డిమాండ్

కలెక్టర్‌కు జనసేన, టిడిపి నాయకుల ఫిర్యాదు


కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అమలాపురం/మండపేట
పేదల ఇళ్ల పేరుతో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు, తరలింపులు చేపడుతున్న వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలని మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, టిడిపి అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి, జనసేన నాయకులు వేగుళ్ల లీలాకష్ణ తదితరులు డిమాండ్ చేశారు. ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న పేదలకు మేలు జరిగేలా చూడాలని కోరారు. మండపేట మండలంలో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి తోట త్రిమూర్తులు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టడంపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను శుక్రవారం కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేశవరం గ్రామంలోని కుర్రవాని మెట్ట నుంచి జగనన్న ఇళ్ల నిర్మాణాల నిమిత్తం గ్రావెల్ తరలింపునకు అధికారులు అనుమతిచ్చారని గుర్తు చేశారు. అయితే ఇదే నెపంతో వైసిపి నాయకులు రోజూ ఇష్టారాజ్యంగా వందలాది వాహనాల్లో ఇతర ప్రాంతాలకు గ్రావెల్ తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. వెదురుపాక, చెల్లూరు గ్రామాల్లో ఇప్పటి వరకు కేవలం 19 లోడ్లు మాత్రమే గ్రావెల్ వేశారని, కానీ క్వారీ నుంచి దాదాపు 18వేల లారీల గ్రావెల్ మాయమైందని ఆధారాలతో సహా చూపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), మెట్ల రమణబాబు, బండారు శ్రీనివాస్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎపికి జగనే ఎందుకు కావాలంటే..

ప్రజాశక్తి-యంత్రాంగం
జిల్లాలో పలుచోట్ల 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని సిఎం జగన్ ఎపికి నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధిని వివరించారు. వివరాలు ఇవి..
రామచంద్రపురం కె.గంగవరం మండలంలోని కుడుపూరు సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పెట్టా శ్రీనివాస రావు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివద్ధిని, నాడు నేడు పనులను ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, జెడ్‌పిటిసి సభ్యులు ఓబులనేని శ్రీ వరలక్ష్మి , మండల సచివాలయం కన్వీనర్ తోకల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్, పిల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.
ఉప్పలగుప్తం రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి చేయాలని ఆలోచన ఉన్న సిఎం జగన్ ను మళ్లీ ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. ఉప్పలగుప్తం సచివాలయం-1 లో ధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన నిర్వహించారు. జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, స్థానిక సర్పంచ్,సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** కేదార్లంక గ్రామ సచివాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే అంశం పై గృహ సారథులు , గ్రామ వాలెంటీర్ ల తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వీది వెంకటరెడ్డి, ఎంపిటిసి సభ్యుడు యర్రంశెట్టి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఆలమూరు
బాణసంచా కొనుగోలు, అమ్మకాలు చేసే దుకాణదారులు, వినియోగదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్, మండపేట ఫైర్ ఆఫీసర్ జె.హనుమంతరావు, డిప్యూటీ తహశీల్దార్ జానకి రామయ్య అన్నారు. బాణసంచా అమ్ముకునేందుకు దరఖాస్తు చేసుకున్న దుకాణదారుల స్థలాలను వారు పరిశీలించారు. అమ్మ కాలు జరిగే ప్రాంతంలోభద్రతలు పాటించాలన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం
మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం బొబ్బర్లంకలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు మోటారు వాహనా లను తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న వద్దిపర్రు గ్రామానికి చెందిన పల్లికొండ ఆనంద్ కుమార్ మద్యం తాగి వాహనం నడుపుతున్న కారణంగా అతన్ని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు . మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని. కేసులు నమోదు చేస్తామన్నారు.


స్వామివారి చక్రస్నానం నిర్వహిస్తున్న దశ్యం

ముగిసిన వెంకన్న బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం
వాడపల్లి వెంకటేశ్వర స్వామి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా పండితులు ఖండవల్లి రాజేశ్వర ఆచార్యులు నేతత్వంలో పుణ్యాహవచనము, మహాశాంతి హోమం, మహాపూర్ణాహుతి అవభధ స్నానం, చక్ర స్నానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు దంపతులు, ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజు, హైమ పార్వతి దంపతులు, ధర్మకర్త మండలి సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి స్వామివారికి ఏకాంత సేవ జరిగింది. కార్యక్రమానికి తిలకించేందుకు వేల సంఖ్య యాత్రికులు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


దాతలకు చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు
అప్పనపల్లి బాలబాలాజీ శాశ్వత అన్న దాన నిధికి హైదరాబాద్‌కు చెందినకొత్తపల్లి సూర్య నారాయణ మూర్తి, పుణ్యవతి దంపతులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొత్తపల్లి రవీంద్రనాథ్, విద్యా సాగర్ , శ్రీనివాస్ (బ్రదర్స్) శుక్రవారం రూ.10,001 విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ జి.మాధవి ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ తెలిపారు. దాతలకు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు స్వామివారి చిత్రపటం అందజేశారు.

కామనగరువు లో విద్యుత్ లైన్ల మరమ్మతులు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్
కామనగరువు సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్లకు శుక్రవారం మరమ్మతు పనులు చేపట్టారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కిమ్స్ ఆసుపత్రి కామనగరువు ప్రాంతాల్లో విద్యుత్ లైన్లపై భారీ చెట్లు కొమ్ములు పడి ఉండడంతో క్రేన్ సాయంతో తొలగించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎఇ హరిబాబు తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ప్రజాశక్తి-మండపేట
మండ కేశవరం గ్రామంలో అక్రమ గ్రావెల్ దోపిడీకి రెవెన్యూ యంత్రాంగం అండగా ఉందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో తీసుకువెళ్లడంతోపాటు దుర్మార్గపు ప్రభుత్వంపై టిడిపి, జనసేన పార్టీలు కలిసి పోరాటం చేయాలని నాయకులు అన్నారు. నియోజకవర్గంలో అక్రమ గ్రావెల్ తవ్వాకాలపై టిడిపి, జనసేన ఉమ్మడి సమావేశం స్థానిక ఆలమూరు రోడ్డులోని కన్వీన్షన్ లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ గంటి హరీష్ మధుర్, జనసేన మండపేట అసెంబ్లీ ఇంచార్జ్ వేగుళ్ల లీలకష్ణ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణతో ప్రజల్లోకి వెళ్లి ప్రజల్లోకి వెళ్లి 2024లో జనసేన, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 120 రోజుల్లో చర్చలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉమ్మడిగా రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టో పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి వివివి.చౌదరి, మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, నల్లమిల్లి వీర్రెడ్డి, సరాకుల అబ్బులు, గుప్తా, గుండు వీర తాతరాజు తదితరులు పాల్గొన్నారు.

పైపులైను నిర్మాణానికి శంకుస్థాపన


పైపులైను నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ శ్రీదుర్గ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం
గొల్లవిల్లి పంచాయతీ ఇందిరానగర్ లో తాగునీటి పైపు లైన్ నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ శంకుస్థాపన చేశారు. మంత్రి పినిపే విశ్వరూప్ సహకారంతో జిజిఎంపి నిధులు రూ.5 లక్షల వ్యయంతో 615 మీటర్ల పొడవు మేర ఈ పైప్ లైన్ నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీదుర్గ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగ కనకదుర్గ, పంచాయతీ వార్డు సభ్యులు జినిపే మహాలక్ష్మి, చప్పిడి శ్రీనివాసరావు, ఎంపిటిసి డైరెక్టర్ చప్పిడి దుర్గారావు, వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



చొల్లంగి లో జరిగిన రోడ్డు ప్రమాదం

చొల్లంగిలో రోడ్డు ప్రమాదం 14 మందికి గాయాలు

ప్రజాశక్తి-తాళ్లరేవు

కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం జాతీయ రహదారి 216 పై చొల్లంగిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం నుంచి కాకినాడ వైపు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. అదే సమయంలో కాకినాడ వైపు నుంచి చొల్లంగి పేట వెళుతున్న మరొక ఆటో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒక ఆటో డ్రైవర్ తో పాటు ఆయా ఆటోల్లో ఉన్న 10మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. కారులో ఉన్న ఇద్దరు దంపతులకు, మరొక ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారులో బెలూన్లు ఓపెన్ కావడంతో కారులో ఉన్న దంపతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకో గలిగారు. పెద్దాపురం, సామర్లకోట తదితర ప్రాంతాలలో చేపలు అమ్ముకుని తాళ్లరేవు మండలం చొల్లంగి కొబ్బరి చెట్టు పేటకు తిరిగి వస్తున్న 8 మంది మహిళలు, మరో ఆటోలో ఉన్న ఇద్దరు ప్రమాదంబారిన పడ్డారు. క్షతగాత్రులను 108 వాహనాలలో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఈర్ల బాబురావు(ఆటో డ్రైవర్), కోనాడ కామేశ్వరి, శ్రీ కోటి లక్ష్మి, కోనాడ సత్యవతి, నీలపల్లి లక్ష్మి, రామిశెట్టి ఎల్లారి, సోది పద్మ, నీలపల్లి దేవి, గంపల నూకరత్నం, మేకల కస్తూరి, మేకల ఆనంద్, కు తీవ్ర గాయాలయ్యాయి. కారులో ఉన్న దొంగ రామచంద్రరావు, దొంగ సునీత, మరొక ఆటో డ్రైవర్ తులసి శ్రీనివాసరావు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో కారు, ఆటో ముందు భాగాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కోరంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పలుచోట్ల ఎస్ఇబి దాడులు

ప్రజాశక్తి-గోపాలపురం, ఏలేశ్వరం

ఎస్ఇబి అధికారులు మండలంలో పలుచోట్ల దాడులు నిర్వహించి పలువురుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్ఇబి సిఐ డి.సుధా తెలిపారు. శుక్రవారం ఎస్ఇబి అధికారులకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ, సిబ్బందితో మండలంలోని జగన్నాథపురం గ్రామంలో దాడులు నిర్వహించారు. ఎర్రమల్ల రవి శంకర్ 10 మద్యం బాటిల్స్ కలిగి ఉండడంతో అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వాదాలకుంట గ్రామంలో దాడులు నిర్వహించగా పాక విజయలక్ష్మి ఐదు లీటర్ల నాటు సారా కలిగి ఉండడంతో ఆమెను, అదే గ్రామంలో కనికేళ్ళ మరియమ్మ 5 లీటర్ల నీరు నాటు సారా తో పట్టుబడినట్లు వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ దాడులలో ఎస్ఈబి అధికారులు బి. వెంకన్న బాబు,పి. సుధీర్, సిబ్బంది పుష్ప గిరిబాబు, సిహెచ్ రామన్న తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి గ్రామ పంట పొలాలు, కాలువ గట్లపై ఎస్ఇబి అధికారులు శుక్రవారం దాడులు చేపట్టారు. ఎస్ఇబి సిఐ పి.అశోక్ తెలిపిన వివరాలు ఇవి.. కాలువ గట్టుపై గల పొదల్లో సారా బట్టి, 200 లీటర్ల బెల్లపు ఊట, 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. సారా బట్టి, బెల్లపూటను ధ్వంసం చేసి పరార్ లో ఉన్న బట్టి యజమాని నెర్ల రాంబాబు పై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ బి.శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ నాగార్జున, వెంకన్న దొర కానిస్టేబుళ్లు దొరబాబు, వెంకటేశ్వరరావు, రామకష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు 'గౌతమి' విద్యార్థుల ప్రాజెక్ట్ ఎంపిక

ప్రజాశక్తి-మండపేట

అమలాపురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూలోంల జరిగిన 'నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ ప్రదర్శన"లో మండపేట పట్టణంలో గౌతమీ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లావణ్య, స్పందన తయారుచేసిన ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శోభావళి తెలిపారు. వృథాగా పారవేసే పండ్ల తొక్కలు ఆహార పదార్థాల వ్యర్థాలు నుంచి మన ఇంటికి అవసరమైనటు వంటి రసాయనాలను తయారు చేసుకోవచ్చు చెత్తను చెత్త ద్వారా తొలగించడం అనే ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. పండ్ల తొక్కల నుంచి కూరగాయల వ్యర్థాల నుండి బయో ఎంజైమ్ తయారు చేయడం ద్వారా వాటని దుస్తులుక్లీన్ చేయడానికి, బాత్రూం వాషింగ్ కొరకు వాడే క్లీనింగ్ ఏజెంట్లకు ప్రత్యామ్నాయంగా ఫ్రిడ్జ్ శుభ్రం చేయుటకు ఉపయోగించవచ్చునన్నారు. అవార్డు ఎంపిక సందర్భంగా ప్రశంస పత్రాలను అందుకున్నారు. ప్రాజెక్టు గైడ్ టీచరుగా జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మేకా రామలక్ష్మి వ్యవహరించారు. డిఇఒ ఎం.కమలకుమారి, జిల్లాసైన్స్ అధికారి జీవీస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

చిందాడగరువు గ్రామానికి చెందిన పేద వృద్ధ దంపతులు దాసరి చిన సత్తియ్య, వీరమ్మ లకు శుక్రవారం జనసేన నాయకులు శ్రీహరి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు సమకూర్చారు. ఆ దంపతులు వయోభారంతో సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి పరిస్థితి ఆ ప్రాంత జనసేన నాయకులు మోటూరి వెంకటేశ్వరరావు ద్వారా తెలుసుకున్న సూరపరెడ్డి సురేష్ అమలాపురం జనసేన నాయకులు శ్రీహరిని సత్తియ్య దంపతులకు సాయం చేయాలన్నారు. ఆయన స్పందించి నిత్యవసర సరుకులు ఎంపిటిసి సభ్యురాలు మోటూరి కనకదుర్గ చేతుల మీదగా అందజేశారు.

యానాం వార్తలు

వాసు రెసిడెన్సీని ప్రారంభించిన ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

యానాం-ద్రాక్షారామ రోడ్డులోని సుంకరపాలెం వద్ద నూతనంగా నిర్మించిన వాసు రెసిడెన్సీని యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ శుక్రవారం అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెసిడెన్సీ యజమాని, మాజీ వర్తక సంఘం ప్రెసిడెంట్ పుగాకు వాసు ఎంఎల్ఎ అశోక్‌ను ఘనంగా సత్కరించారు.

మత్స్యశాఖ అధికారులతో ఎంఎల్ఎ అశోక్ సమీక్ష

ప్రజాశక్తి - యానాం

మత్స్యకారులకు ఒఎన్‌జిసి సంస్థ అందించాల్సిన వేట నిషేధం నష్టపరిహారానికి సంబంధించి సర్వేను త్వరితగతిన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆదేశించారు. స్థానిక మత్స్యశాఖ కార్యాలయంలో పరిపాలనాధికారి మునిస్వామి ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలు లేకుండా సర్వే పూర్తి చేయాలన్నారు. అర్హులందరికీ న్యాయం జరగాలన్నారు. వెంటనే సర్వే పూర్తి చేసి జాబితా అందించాలన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అధికారి గొంతయ్య తదితరులు పాల్గొన్నారు.

శివం బాత్ మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

ప్రజా పనుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శివంబాత్ మరమ్మతు పనులను శుక్రవారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పరిశీలించారు. కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతిరోజూ స్నానం చేసే యాత్రికులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, భద్రత కల్పించాలని ప్రజా పనుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఎఇ కాళ్ల నాగరాజు పాల్గొన్నారు.

దళితుల పట్ల నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని తిరుమాలి దళితులపై జరిగిన దాడుల్లో నిర్లక్ష్యం తగదని ఎస్‌సి ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ పవన్ కుమార్, సామాజిక న్యాయ సాధన సమితి నాయకులు డాక్టర్ భానుమతి అన్నారు. శుక్రవారం వారు తిరుమాలి గ్రామాన్ని సందర్శించి గాయపడ్డ దళితులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ పెత్తందారులు దళితులపై దాడి చేసి, పేటలో తీవ్ర ధ్వంసం సష్టించి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ సరైన న్యాయం జరగలేదన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి కేవలం 9 మందిని అరెస్టులు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు విప్పర్తి సోమశేఖర్, బిల్లా ఆంజనేయులు, నిర్మల, పద్మ, జ్యోతి, బాధితులు ఉన్నారు.

ఎరువులు, పురుగు మందులివ్వాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వ్యాపారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయకుమార్ సూచించారు. స్థానిక వేదిక ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన వివిధ మండలాల డీలర్లు, అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లైసెన్సు లేకపోయినా, నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవన్నారు. నకిలీ విత్తనాలు, ఇతర హైబ్రీడ్ విత్తనాలు రైతులకు విక్రయించినా వారి పంటలు నష్టపోయినా నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత వ్యాపారులతో పాటు ఎంఇఒలపై ఉంటుందన్నారు. లైసెన్స్ పొందిన డోర్ నెంబర్ షాపుల్లోనే విక్రయాలు జరపాలని అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వైవి.గంగాధర్, మండల వ్యవసాయ అధికారులు శ్రీరామ్, సద్గురుమూర్తి, బి.జ్యోతి, టెక్నికల్ ఎఒ గాయత్రి విజయలక్ష్మి ఇతర సిబ్బంది ఉన్నారు.



దివిస్ లేబరేటరీస్ ఏర్పాటుచేసిన రక్షత మంచినీటి ట్యాంక్

భీమేశ్వరాలయంలో రక్షిత మంచినీటి సౌకర్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర ఆలయంలో యాత్రికుల సౌకర్యార్థం రూ.75 లక్షలతో రక్షిత మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలో, నిత్యం వచ్చే యాత్రికులు ఇక్కడకు వస్తుంటారు. వీరందరికీ రక్షిత మంచినీటి సౌకర్యాన్ని హైదరాబాద్‌కు చెందిన దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థ 4 వాటర్ ప్లాంట్లను బహూకరించింది. ఒక్కొక్క ప్లాంట్ 5వేల లీటర్ల కెపాసిటీతో మంచినీరు సరఫరా చేస్తోంది. ఆలయ ముఖద్వారం వద్ద ఒక వాటర్ ప్లాంట్ ను, యాత్రికులు అతిథి గహం వద్ద మరొక ప్లాంటును, హోమ శాల వద్ద ఒక వాటర్ ప్లాంట్ ను, స్వామివారి నూతన అన్నదాన సత్రం వద్ద మరొక వాటర్ ప్లాంట్ ను మొత్తం నాలుగు వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశారు. రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేయడంపై యాత్రికులు ఆలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కూలర్స్ ఏర్పాటు

భీమేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం, నిత్యం వచ్చే వేలాది మంది యాత్రికులకు రక్షిత మంచినీటి సరఫరాకు నాలుగు మంచినీటి ట్యాంకులను దివిస్ లేబరేటరీ సంస్థ ఏర్పాటుచేసిందని ఇఒ తారాజేశ్వర రావు అన్నారు. వీటితో పాటు ఆరు కూలర్స్ ను ఏర్పాటు చేసి భక్తులకు చల్లని నీటిని అందిస్తున్నామన్నారు. కూలర్స్ వద్ద స్టీల్ బేసిన్ లను గ్లాసులను కూడా ఏర్పాటు చేశాం. యాత్రికులు సౌకర్యార్థం దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థ అందజేసిన ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.



కిమ్స్ ఆస్పత్రి వైద్యులను సత్కరించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా

'జెఎంఎస్'లో వైద్యుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-అమలాపురం

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో వైద్య వత్తి ద్వారా కిమ్స్ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున ప్రైవేట్ వైద్యులు అందించిన వైద్య సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కిమ్స్ వైద్యులను, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున వైద్య సేవలు అందించిన ప్రవేట్ వైద్యులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రైవేట్ రంగంలో వైద్యులు ముందుకు వచ్చి సమాజ సేవా దక్పథంతో వైద్య సేవలు అందించడం హర్షణియమన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ఆరోగ్య భద్రతకు తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన ప్రైవేటు వైద్యులను అభినందించారు. కోనసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ డాక్టర్ ఆనందాచారి, కంటి వైద్య విభాగం హెడ్ డాక్టర్ ఏ వెంకట సతీష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చెందిన చిన్న పిల్లల వైద్యులు వైవిఎస్ఎన్ మూర్తి, కంటి వైద్యులు డాక్టర్ కె సత్య ప్రసాద్ లను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణరంగ కార్మికులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

నిర్మాణరంగ కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వైసిపి జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య అన్నారు. ఈ మేరకు స్థానిక దిబ్బలపాలెంలో శుక్రవారం నిర్వహించిన విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో 700 మంది నిర్మాణరంగ కార్మికులు ఉన్నారన్నారు. సంఘానికి అన్ని విధాలా అనువైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించామన్నారు. ఎంఎల్ఎ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిర్మాణరంగ కార్మికుల పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోంది

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాక రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం జగ్గంపేట టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వంలో చేసిన సంక్షేమం ఏంటో చెప్పి ఎన్నికలకు వెళ్లాలని జగన్ ప్రభుత్వానికి సూచించారు. ఇక్కడి నుంచి టిడిపి, జనసేన ఉమ్మడి ప్రణాళికలతో పని చేస్తున్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 52 నెలలు అవుతుందని, సామాన్యుడి నుంచి సంపన్నుడి వరకూ రూ.8.25 లక్షల భారం ఈ ప్రభుత్వంలో పడిందన్నారు. ధరలు విపరీతంగా పెరిగాయని, విద్యుత్ ఛార్జీలు రూ.57 వేల కోట్లు భారం వేశారని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన రూ.2.2 లక్షల కోట్లు బినామీ విద్యుత్ కాంట్రాక్టర్ల ద్వారా రూ.15 వేల కోట్ల కమిషన్ వచ్చినా మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కలుషిత మద్యం ద్వారా 35 లక్షల మందిని రోగాల భారిన పడేశారన్నారని, ఎంతో మంది ప్రాణాలు తీశారని ఆరోపించారు. మద్యం ద్వారా రూ.4 వేల కోట్లు నెలకు కమిషన్ రూపంలో తాడేపల్లి ప్యాలేస్‌కు వస్తోందన్నారు. ఎస్‌విఎస్.అప్పలరాజు, కొత్త కొండబాబు, పాల్గొన్నారు.

సాధికార యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఈ నెల 23న ప్రత్తిపాడు నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికారత యాత్రను జయప్రదం చేయాలని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ధర్మవరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి జగనే ఎందుకు రావాలన్న కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొళ్ళ క్రాంతి సుధాకర్, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, సర్పంచులు ఎంపిటీసీలు సచివాలయ కన్వీనర్లు ఉన్నారు.

వివేకానంద పార్క్ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

సందర్శకులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా వివేకానంద పార్కును అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు హామీ ఇచ్చారు. వివేకానంద పార్క్ వాకర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు కమిషనర్ నాగ నరసింహారావు శుక్రవారం పార్కును సందర్శించారు. పార్కు నిర్వహణ, అక్కడి సమస్యలను పరిశీలించారు. పార్కు ఆవరణలో శునకాల బెడద, టాయిలెట్స్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, వాకింగ్ ట్రాక్ ఇబ్బందులతో పాటు మరికొన్ని సమస్యలను వాకర్స్ సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరంగా పార్కు అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. అక్కడికి వచ్చే సభ్యులు నామమాత్రపు సొమ్ముతో నిధిని సమకూర్చుకొని సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు. వాకర్స్ ప్రతినిధులు తన దష్టికి తీసుకువచ్చిన సమస్యలను నవంబర్ నెలాఖరు నాటికల్లా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరి శ్రీనివాస్, కార్యదర్శి నేమాని సత్యనారాయణ, ఆంజనేయులు ఆయన వెంట ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-మామిడికుదురు

యూనియన్ బ్యాంక్ ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల రుణాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పాసర్లపుడి సర్పంచ్ కోనుకు ప్రేమ జ్యోతి నాగరాజు అన్నారు .శుక్రవారం యూనియన్ బ్యాంక్ 105 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పాశర్లపుడి బ్రాంచ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం బ్రాంచ్ మేనేజర్ పి వీరబాబు మాట్లాడుతూ తమ బ్రాంచ్ రూ. 10 కోట్ల డిపాజిట్లు కలిగి ఉందన్నారు. రూ.25 కోట్లను వివిధ రకాల రుణాలగా ఇచ్చినట్లు తెలిపారు. ముద్ర, హౌసింగ్, పిఎమ్ఇజిపి, డ్వాక్రా, విద్యా రుణాలు అందిస్తున్నామని వాటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా తమ బ్యాంక్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తోరం భాస్కర రావు, వాకపల్లి వీరాస్వామి, బొరుసు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

'గుడ్ సీడ్' ద్వారా పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-అమలాపురం

సామాజిక సేవా రంగంలో బహత్తరమైన సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా విశేష కషిచేస్తున్నట్లు గుడ్‌సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, వైసిపి సీనియర్ నాయకులు కుంచే రమణారావు పేర్కొన్నారు. జనుపల్లిలో గుడ్‌సీడ్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద శుక్రవారం గుడ్‌సీడ్ ఫౌండేషన్ ద్వారా జరిగే సేవా కార్యక్రమాల భవిష్యత్తు ప్రణాళిక పై ఇష్టాగోష్టి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ రమణారావు మాట్లాడుతూ భవిష్యత్తులో గుడ్‌సీడ్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టేందుకు కషిచేస్తున్నట్లు రమణారావు తెలిపారు. సామాజిక వేత్త పచ్చిమాల బాబ్జి తదితరులు రమణారావు సేవానిరతిని కొనియాడారు. కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, కుంచే బాబులు, కంచర్ల జాన్సన్, పధ్వీ, గుత్తుల బాబ్జి, కుంచే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

ప్రజాశక్తి-పెద్దాపురం

ప్రాచీన భారతీయ వైద్యుడు ధన్వంతరి జయంతి వేడుకలు నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక నాయీ బ్రాహ్మణ కాలనీలోని రామాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారతీయ సమాజంలో వైద్య సేవలు ధన్వంతరి ద్వారా అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మన అమ్మన్న, తమిరి శ్రీను, రాకుర్తి పుల్లయ్య, పెనుమర్తి ఆదినారాయణ, గుడివాడ సింహాచలం, త్రిమూర్తులు, నాగబాబు, కొండబాబు, సత్తిబాబు, శ్రీను, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు సూచనలు పాటించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మెట్ట ప్రాంతాలలో అధిక శాతం భూముల్లో పండించే కర్ర పెండలం దుంప రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జానకి అన్నారు. శుక్రవారం ఉద్యాన శాఖ అధికారి సుజాతతో కలిసి ఆమె మండల పరిధిలోని పలు గ్రామాల్లో కర్రపెండలం దుంప చేలను పరిశీలించారు. ఈ ఏడాది వర్షాభావం వల్ల కర్రపండలం దుంప పంటకు నష్టం కలగకుండా రైతులు చర్యలు తీసుకోవాలన్నారు.

పులిమేరులో అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పులిమేరులోని కనకదుర్గ ఆలయం వద్ద శుక్రవారం మహా అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో గ్రామ ప్రజలే కాక సమీప గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ అన్నదానంలో సింగన చంటియ్య, కంటిపూడి సాయి, కర్రి రాంబాబు, సుందరరెడ్డి రాజు, తుమ్మల అచ్యుతరామయ్య, సింగన అంజి, ఎద్దు కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

ఎపి హేట్స్ జగన్ : కొండబాబు

ప్రజాశక్తి-కాకినాడ

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ అవినీతి, అరాచక, దోపిడీ పాలనను తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నది ఎపి నీడ్స్ జగన్ కాదని, ఎపి హేట్స్ జగన్ అని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు వ్యాఖ్యానించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి పన్నులు, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి, చెత్తపై పన్నులు వేసి దోచుకుంటున్నందుకా ఎపి నీడ్స్ జగన్ అని ప్రశ్నించారు. మద్యం కమిషన్ల కోసం నాసిరకం మద్యంతో 35 లక్షల మందిని రోగాల బారిన పడినందుకా, 30 వేల మంది ప్రాణాలు తీసినందుకా అని ఎద్దేవా చేశారు.

టిడిపి కార్యకర్తల కేసులపై న్యాయపోరాటం

ప్రజాశక్తి-కొత్తపేట

జగన్ పాలనలో టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని వాళ్ళందరికీ అండగా వుంటూ వారి తరపున న్యాయ పోరాటం చేసేందుకు నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. వై ఎపి నీడ్స్ జగన్ కాదని ఎపి హేట్స్ జగన్ అని ప్రజలంతా అంటున్నారని సత్యానందరావు అన్నారు. వాడపాలెం గ్రామంలో సత్యానందరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసుల వివ రాలు కూడా పంపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి. నెం. 7599/2023-జి-1 **ది.10-11-2023**

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ దిగువ తెలిపిన మాస్టర్ ప్లాను రోడ్లు అయిన మెయిన్‌రోడ్డు (సుభాష్ రోడ్డు) మరియు సినిమా రోడ్డు (వల్లభాయ్ వీధి) నందు భవిష్యత్తులో అభివృద్ధి చేయవలసిన రోడ్లు నిమిత్తము ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన స్థలములు అవసరమై యున్నందున ఆయా వ్యక్తులు ముందుకు వచ్చి పై తెలిపిన రోడ్డు విస్తరణలో పోవుచున్న స్థలములను నగరపాలక సంస్థకి స్వాధీనపరచుటకు తద్వారా వారికి ప్రత్యామ్నాయంగా నష్టపరిహారమునకు బదులుగా Transferable Development Right Certificate (TDRC) నకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనియున్నారు.

ఇందుపై ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms. No. 119 MA&UD. Dept Dt. 28-03-2017 మరియు తదుపరి ఉత్తర్వులు G.O.Ms. No. 180, MA&UD, Dept, Dt. 01-10-2020 అనుసరించి రోడ్డు విస్తరణకు కావలసిన స్థలమును స్వాధీనపరుచుకుని Transferable Development Right Certificate (TDRC) జారీ చేయుటకు అవకాశము కల్పించబడింది. మరియు సదరు Transferable Development Right Certificate జారీ చేయుటకు ప్రభుత్వము వారు మెమో. నెం. 2250050/M2/2023, MA&UD, Dept. Dt. 30-10-2023, నందు TDR పరిశీలన కమిటీని నియమించియున్నారు. అందుపై సదరు కమిటీ ది. 10-11-2023వ తేదీన సమావేశమై సదరు దరఖాస్తులను సవివరముగా పరిశీలించి ఈ క్రింది తెలుపబడిన దరఖాస్తుదారులకు Transferable Development Right Certificate జారీ చేయుటకు ఆమోదించియున్నారు.

S.No.	Name of the Applicant	Location of the Site Affected	Survey Number	Extent Affected in Road Widening As per Master Plan/ Area Development Plan in Sq.m	Particulars of Road/ Land	Application date	Urban/ Rural	Remarks
1	Mattapalli Suresh Kumar	D.No.39-1-18,19 Cinema Road, Market Value per Sq.yds is Rs.48,000/- as on dt. 10-11-2023	T.S.No. 769, Block No.11, Ward No.4	80.12	Master Plan Road	08-11-2023	Urban	Pending Online TDR Application No. 3838 TDR may be issued
2	1) Kotha Venkata Narasimha Jogendra Sresti, S/o. Kotha Lakshmi Venkayya (late), 2) Kotha Vijaya Lakshmi	Door No. 5-1-60/1a, T.S. No. 1014, Survey Ward No.2, Block No. 24, Subhash Street, Main Road, Market Value per Sq.yds is Rs.95,000/- as on dt. 10-11-2023	T.S.No. 1014, Survey Ward No.2 Block No.24	12.8	Master Plan Road	05-10-2023	Urban	Pending Online TDR Application No.3605 TDR may be issued

పైన తెలిపిన దరఖాస్తుల విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా ఈ క్రింది సంతకము దారునకు లిఖిత పూర్వకముగా తెలుపవలసినదిగా కోరడమైనది.

సం/- **కమిషనరు,** కాకినాడ నగరపాలక సంస్థ